జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

ములుగు - మహబూబాబాద్

జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ

మంగళవారం | 17 | మార్చి | 2026 ◆ పేజీలు : 9



## నర్మెట్ట మండలంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పర్యటన

- పిహెచ్సి, కేజీబీవీ ఆకస్మిక తనిఖీ
- పరిసరాలు పరి శుభ్రం గా ఉండాలి
- పదవ తరగతి విద్యార్థులకు మాథ్స్ బోధించిన కలెక్టర్



2 లో...



# డీజే మోతతో...

9 లో..

# గుండెలు దడ దడ

• భయం భయంగా గ్రామాలు • బిక్కు బిక్కు మంటున్నా ప్రజలు • భయం భయం గా బ్రతుకు లీడుస్తూన్న రోగులు • బీటలు వారుతున్న గోడలు • పాత గోడలు ఎప్పుడు కూలిపోతయోనని టెన్షన్ • అర్ధరాత్రి అంకమ్మ శివాలు ఏంటి అని విసుక్కుంటున్న మండల ప్రజలు • ప్రాణాలను ఆరి చేతిలో పెట్టుకొని గుండెలు, ఎవరి గుండెలు ఎప్పుడు ఆగుతాయో అని భయం • భయంగా బిక్కుబిక్క మంటూ బతుకుతున్నవృద్ధులు ,రోగులు. • తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డీజే లు పెట్టవద్దనీ నిబంధనలు పెట్టిన గాలికి వదిలేస్తున్న అధికారులు • ప్రజా సమస్యను బేఖాతర్ చేస్తున్న అధికారులు • డిజె సౌండ్స్ నియంత్రించాలనీ గగ్గోలు పెడుతున్న రోగులు



## పరిశ్రమలు లేక యువత వలసలు

- వరంగల్‌లో నిరుద్యోగ సమస్యల పట్ల పార్లమెంట్‌లో ప్రస్తావించిన వరంగల్ ఎంపీ కడియం కావ్య
- వరంగల్ యువతకు ఉపాధి కల్పించాలి
- సీజనల్ కూలీల ఉపాధి, రక్షణపై కేంద్రాన్ని ప్రశ్నించిన

వరంగల్ ఎంపీ కడియం కావ్య

**వరంగల్, మార్చి 16 (ప్రజా జ్యోతి):** వరంగల్ జిల్లాలో యువతలో పెరుగుతున్న నిరుద్యోగం, ఉపాధి కోసం హైదరాబాద్ సహా ఇతర మహానగరాలకు వలసలు పెరుగుతున్న అంశాన్ని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్‌లో

మిగతా 2 లో...

## ప్రజావాణి వినతులను వేగవంతంగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



**హనుమకొండ, మార్చి16 (ప్రజా జ్యోతి)** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం (ఐడీఓసీ)లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతులను వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్‌లో

మిగతా 2 లో...

## చెరువును మింగేస్తున్న... భూకబ్జాదారులు



2 లో..

- చూస్తూ ఊరుకుంటున్న రెవెన్యూ అధికారులు
- ఎకరాలలో చెరువులో సగం భూమి కబ్జా
- ప్రమాదంలో చెరువు శిఖం భూములు ఆక్రమణకు గురి
- చెరువులను కాపాడండి...
- కబ్జాదారులపై చర్యలు తీసుకోండి రైతుల డిమాండ్
- పట్టించుకోని రెవెన్యూ అధికారులు
- చెరువు కబ్జాతో సాగునీటి సంక్షోభం
- ఆందోళనలో రైతులు
- చెరువుల రక్షణ కోరుతున్న రైతులు

## గ్రంథాలయం బోర్డు కూడా మార్చలేని దుస్థితి....

- పర్వతగిరి ఆరోగ్య ఉపకేంద్రం పరిస్థితి ఏంటి..?




**పర్వతగిరి,మార్చి16(ప్రజాజ్యోతి)** పర్వతగిరి మండల కేంద్రంలో ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందించాల్సిన ఆరోగ్య ఉపకేంద్రం పరిస్థితి చూస్తే అధికారుల నిర్లక్ష్యం ఎంత తీవ్రమో స్పష్టంగా కనిపిస్తోంది. శాఖ గ్రంథాలయంగా ఉపయోగించిన

మిగతా 2 లో...

## నర్మెట్ట మండలంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పర్యటన

**జనగామ జిల్లా ప్రతినిధి మార్చి 16 (ప్రజాజ్యోతి) :** సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా నర్మెట్ట లోని పీహెచ్సి, కేజీబీవీ ని ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ పీహెచ్సి పరిసరాలను ముందుగా పరిశీలించి పలు సూచనలిచ్చారు. మందుల నిల్వలను వాటి మీద ఉన్న ఎక్స్పైరీ డేట్ ని పరిశీలించారు. వైద్యానికి సరిపడా మందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.. సరిపడ మందులను, వ్యాక్సిన్ లను అందుబాటులో పెట్టుకోవాలని సూచించారు. అనంతరం కెజిబివి ని సందర్శించి చుట్టూ పరిసరాలలో పెరిగే పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని తెలిపారు. వంటకు సరకులను, పప్పు దినుసులను పరిశీలించి వాటిని నాణ్యతను పరిశీలించారు. మధ్యాహ్న భోజన తయారీని కూడా క్షుణ్ణంగా చూసి జాగ్రత్తగా చేయాలని, ఎప్పటికప్పుడు వంట చేసే ప్రాంతం పరిశుభ్రంగా ఉండాలని, మెనూను తప్పకుండ పాటించాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న 10వ తరగతి విద్యార్థులకు మాథ్స్ సబ్జెక్ట్ లోని పలు అంశాలను కలెక్టర్ స్వయం గా నేర్పించి వాటి మీద విద్యార్థులకు ఉన్న సామర్ధ్యన్ని కూడా కలెక్టర్ పరిశీంచారు.

## గ్రంథాలయం బోర్డు కూడా మార్చలేని దుస్థితి....

(మొదటి పేజీ తరువాయి...)

గ్రామపంచాయతీ భవనాన్ని ప్రస్తుతం ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంగా ఉపయోగిస్తున్నప్పటికీ, ఇప్పటికీ ఆ భవనం మీద "శాఖ గ్రంథాలయం" అనే బోర్డుతో పాటు గ్రంథాలయ సమయపాలన అలాగే ఉండటం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. గ్రామ ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాల్సిన కేంద్రానికి కనీసం సరైన బోర్డుతో పాటు సమయపాలన కూడా లేకపోవడం బాధాకరమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రంథాలయ బోర్డు గల భవనాన్ని ఆరోగ్య ఉపకేంద్రంగా మార్చి "ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం" అని ఒక బోర్డు పెట్టించడంలో కూడా అధికారులు విఫలమవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని గ్రామస్థులు మండిపడుతున్నారు. ఒక వైపు తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలంటూ పెద్ద ఎత్తున ప్రకటనలు చేస్తుండగా, మరోవైపు పర్వతగిరి ఉపకేంద్రం మాత్రం కనీస గుర్తింపు కూడా లేని స్థితిలో ఉండటం ప్రజలను ఆలోచనలో పడేస్తోంది.

"భవనంపై బోర్డు కూడా మార్చలేని పరిస్థితిలో ఉన్న ఈ కేంద్రం ద్వారా ప్రజలకు నిజంగా ఎలాంటి ఆరోగ్య సేవలు అందిస్తున్నారో?" అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గర్భిణీలు, చిన్నపిల్లలు, వృద్ధులు ఎక్కువగా ఆధారపడే ఈ కేంద్రం ఇలాంటి నిర్లక్ష్య పరిస్థితిలో ఉండటం ఆందోళన కలిగించే విషయం అని స్థానికులు అంటున్నారు. స్థానికుల ఆరోపణల ప్రకారం, క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షణ చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి నెలకొంది. కనీసం భవనానికి సరైన బోర్డు కూడా లేకపోవడం ఆరోగ్య శాఖ పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్పందించి పర్వతగిరి ఆరోగ్య ఉపకేంద్రం పరిస్థితిని సరిచేస్తారా? లేక ఇదే నిర్లక్ష్యం కొనసాగుతుందా? అన్నది ఇప్పుడు గ్రామ ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

## ప్రజావాణి వినతులను వేగవంతంగా పరిష్కరించాలి



(మొదటి పేజీ తరువాయి...)

నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు కలెక్టర్‌కు వినతి పత్రాలు అందజేసి తమ సమస్యలను వివరించారు.ప్రజలు తమ సమస్యలను వివరించగా కలెక్టర్ ఓపికగా విని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను వెంటనే ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 170 వినతులు అందినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమానికి సంబంధిత జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల సమస్యలను వినాలని సూచించారు. కార్యక్రమంలో అందిన ప్రతి అర్జీని సమగ్రంగా పరిశీలించి తగిన పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సత్యపాల్ రెడ్డి, హనుమకొండ మరియు పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, డిఆర్డీవో మేన శ్రీను, జడ్పీ సీఈవో శేషాద్రి తదితర అధికారులు పాల్గొన్నారు.



- చూస్తూ ఊరుకుంటున్న రెవెన్యూ అధికారులు
- ఎకరాలలో చెరువులో సగం భూమి కబ్జా
- ప్రమాదంలో చెరువు శిఖం భూములు ఆక్రమణకు గురి
- చెరువులను కాపాడండి...
- కబ్జాదారులపై చర్యలు తీసుకోండి రైతుల డిమాండ్
- పట్టించుకోని రెవెన్యూ అధికారులు
- చెరువు కబ్జాతో సాగునీటి సంక్షోభం
- ఆందోళనలో రైతులు
- చెరువుల రక్షణ కోరుతున్న రైతులు

## చెరువును మింగేస్తున్న... భూకబ్జాదారులు

**ఏటూర్ నాగారం మార్చి 16 ప్రజా జ్యోతి :** ఏటూరునాగారం మండల కేంద్రం తో పాటు రొయ్యూరు గ్రామంలోని మాటు కుంట చెరువు శిఖం భూములు అక్రమ కబ్జాలకు గురవుతున్నాయని గ్రామస్తులు, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు కొన్ని ఎకరాల విస్తీర్ణం కలిగిన ఈ చెరువులో ఇప్పటికే ఎకరాలకుపైగా శిఖం భూమి కబ్జా అయ్యిందని స్థానికులు చెబుతున్నారు. కొంత మంది కబ్జాదారులు చెరువు పరిధి లోని భూములను ఆక్రమించి సాగు చేస్తూ చెరువును క్రమంగా మింగేస్తున్నారని ఆరోపిస్తున్నారు. చెరువు శిఖం భూములు ప్రభుత్వ భూములుగా పరిగణించబడతాయి. ఈ భూములపై ఎవరైనా అక్రమంగా కబ్జా చేస్తే అది చట్ట విరుద్ధమని నిపుణులు చెబుతున్నారు. తెలంగాణ భూ పరిరక్షణ నిబంధనలు మరియు రెవెన్యూ చట్టాల ప్రకారం చెరువు శిఖం భూములపై ఆక్రమణలు జరిగితే రెవెన్యూ అధికారులు వెంటనే సర్వే నిర్వహించి కబ్జాలను తొలగించే అధికారాన్ని కలిగి ఉంటారు. అవసరమైతే కబ్జాదారులపై కేసులు నమోదు చేసి భూమిని తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవచ్చు. అయితే మండల కేంద్రం తో పాటు రొయ్యూరు ఇతర గ్రామంలో జరుగుతున్న చెరువు శిఖం భూముల కబ్జాలపై రెవెన్యూ అధికారులు, గ్రామపంచాయతీ అధికారులు మరియు ప్రజాప్రతినిధులు ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని రైతులు ఆరోపిస్తున్నారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెరువు విస్తీర్ణం తగ్గిపోతే నీటి నిల్వ సామర్థ్యం తగ్గి చెరువు కట్ట కింద ఉన్న రైతులకు సాగునీటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని వారు చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి చెరువు శిఖం భూములను సర్వే చేసి కబ్జాదారుల నుండి భూమిని విడిపించి చెరువుల ను కాపాడాలని రైతులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. చెరువుల పరిరక్షణలో నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో రైతులకు మరింత నష్టం కలుగుతుందని వారు హెచ్చరిస్తున్నారు.

## పరిశ్రమలు లేక యువత వలసలు

(మొదటి పేజీ తరువాయి...)

ప్రస్తావించారు. పరిశ్రమల అభివృద్ధి లోపం, స్థానికంగా తగిన ఉద్యోగ అవకాశాలు లేకపోవడం వల్ల యువత, కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంపీ కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా 15–29 ఏళ్ల మధ్య యువతలో నిరుద్యోగం ఎంత మేర ఉందో, ఈ వలసలను తగ్గించేందుకు కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకుంటోందో వివరాలు ఇవ్వాలని ఎంపీ డా.కడియం కావ్య కేంద్రాన్ని కోరారు. అలాగే వ్యవసాయ పనులు లేని ఆఫ్ సీజన్ సమయంలో సీజనల్ వ్యవసాయ కూలీలకు ఆదాయం, భద్రత కల్పించేందుకు ప్రత్యేక పథకాలు ఉన్నాయా అని కూడా ప్రశ్నించారు.

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే సమాధానం ఇస్తూ, పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (PLFS) తాజా గణాంకాల ప్రకారం తెలంగాణలో యువత నిరుద్యోగం 2017–18లో 23.3 శాతం ఉండగా 2023–24 నాటికి 16.6 శాతానికి తగ్గిందని తెలిపారు. ఇదే సమయంలో వర్కర్ పాప్యులేషన్ రేషియో 32 శాతం నుంచి 40.7 శాతానికి పెరిగిందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కూడా నిరుద్యోగం 17.8 శాతం నుంచి 10.2 శాతానికి తగ్గిందని, ఉపాధిలో ఉన్నవారి శాతం 31.4 నుంచి 41.7కు పెరిగిందని మంత్రి వివరించారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ ఇండియా మిషన్, ప్రధాన్ మంత్రి కౌశల్ వికాస్ యోజన (PMKVY), నేషనల్ అప్రెంటిస్‌షిప్ ప్రమోషన్ స్కీమ్ (NAPS), దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన (DDU-GKY), నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్, ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.

అయితే సాధారణ పథకాలతో మాత్రమే వరంగల్ ప్రాంతంలోని ప్రత్యేక సమస్యలు పరిష్కారం కావడం లేదని ఎంపీ డా. కడియం కావ్య అభిప్రాయపడ్డారు. పరిశ్రమల కొరత, వ్యవసాయ ఆధారిత ఉపాధి సీజనల్‌గా ఉండటం వల్ల యువత వలసలు ఆగడం లేదని పేర్కొన్నారు. వరంగల్ ప్రాంతానికి ప్రత్యేక పరిశ్రమలు, స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంచే విధంగా కేంద్రం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## అక్రమంగా మొరం తరలింపు.. అధికారుల చర్యలు కోరుతున్న గ్రామస్థులు

**ఆత్మకూరు, మార్చి 16 (ప్రజాజ్యోతి):** ఆత్మకూరు మండలం కొత్తగట్టు గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం పేరుతో ప్రభుత్వ భూముల్లో అక్రమంగా మొరం తవ్వకాలు జరిపి తరలిస్తున్నారంటూ గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది నాయకులు, ప్రజా ప్రతినిధులు అధికారులకు చేతివాటం చూపి సోమవారం ఈ తవ్వకాలు చేపట్టారని ఆరోపించారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం కోసం కాంట్రాక్టర్ మొరం కొనుగోలు చేసి పనులు పూర్తి చేసిన తర్వాత రోడ్ల సైడ్లకు వేయాల్సి ఉంటుందని, కానీ దానికి బదులుగా ప్రభుత్వ భూముల్లో తవ్వకాలు చేసి మొరం తరలించడం సరైంది కాదని గ్రామస్థులు పేర్కొన్నారు. ప్రజా పనుల పేరుతో సహజ వనరులను అక్రమంగా వినియోగించడం తగదని పలువురు ప్రశ్నించారు. ఇలా ప్రభుత్వ భూముల్లో అనుమతి లేకుండా తవ్వకాలు జరిపి మొరం తరలించడం వల్ల ప్రభుత్వానికి నష్టం జరుగుతోందని, దీనిపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామంలో జరుగుతున్న ఈ అక్రమ తవ్వకాలపై అధికారులు దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# జిల్లా అడ్మినిస్ట్రేషన్ ట్రెజరరీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

- రక్తదానం చేసి ప్రాణదాతలు కండి : కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



**హనుమకొండ, మార్చి 16 (ప్రజా జ్యోతి)**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా ఖజానా శాఖ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం జిల్లా ట్రెజరరీ శాఖ ఆధ్వర్యంలో తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు చాహత్ బాజ్ పాయ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ రక్తదానం మానవత్వానికి అందించగల అత్యున్నత సేవలలో ఒకటని అన్నారు. ఒక యూనిట్ రక్తం అనేక అమూల్యమైన ప్రాణాలను కాపాడగలదని తెలిపారు. ముఖ్యంగా వేసవి కాలంలో రక్త బ్యాంకుల్లో రక్తం కొరత ఎక్కువగా ఉండే నేపథ్యంలో ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపు నిచ్చారు.థలసీమియా మరియు సికిల్ సెల్ వ్యాధులతో బాధపడుతున్న రోగులు తరచుగా రక్త మార్పిడి పై ఆధారపడుతూ జీవిస్తారని, వారికి రక్తం ప్రాణాధారంగా మారుతుందని పేర్కొన్నారు. అలాంటి వారికి సమయానికి రక్తం అందేలా చేయడంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కీలక పాత్ర పోషిస్తోందని ఆయన అభినందించారు.యువత, సేవా సంస్థలు, ఎన్‌జీవోలు ముఖ్యంగా వేసవి కాలంలో రక్తదాన శిబిరాలు నిర్వహించేందుకు ముందుకు రావాలని కలెక్టర్ కోరారు. రక్తదానం పూర్తిగా సురక్షితమైనదని, ఒకరి ప్రాణాన్ని కాపాడుతున్నామనే నందం అపారమైన తృప్తిని ఇస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, బిళ్ల రమణారెడ్డి, జిల్లా ఖజానా శాఖ అధికారి అకవారం శ్రీనివాస్ కుమార్, టీఎన్‌జీవో అధ్యక్షుడు ఆకుల రాజేందర్, టీజీఓ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్ మోహన్ రావు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఖజానా శాఖ సిబ్బంది మరియు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొని రక్తదానం చేశారు.

## దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ ఆర్ఎస్ నాయకులు



**రాయపర్తి మార్చి 16 ప్రజా జ్యోతి**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలోబీఆర్ఎస్ మండల పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి అమ్మమ్మ అయిన గుండాల లక్ష్మి ఇటీవల మరణించగా సోమవారం వారి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, గజావెల్లి ప్రసాద్, పరుపాటి రవీందర్ రెడ్డి, గబ్బేట యాకయ్య, ఆశ్రఫ్ పాషా, పెద్దగోని జీవన్, ఐత రవి, పీరని రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## హసన్‌పర్తిలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పనులపై కమిషనర్ పరిశీలన






**హసన్‌పర్తి,మార్చి-16(ప్రజాజ్యోతి ):**ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పనులను జిల్లా కలెక్టర్,జిడబ్ల్యూఎంసి ఇంచార్జి కమిషనర్ చాహత్ బాజ్‌పాయి సోమవారం హసన్‌పర్తి ప్రాంతంలో పరిశీలించారు. 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, జిల్లా ప్రధాన వైద్య ఆరోగ్యాధికారి రాజారెడ్డి, పారిశుద్ధ్య పరిశీలకుడు భాషా నాయక్‌తో కలిసి పలు ప్రాంతాలను సందర్శించారు.ఈ సందర్భంగా డివిజన్ లోని దుకాణాలు, గ్రామ పంచాయతీ కార్యాలయం, ప్రజా మరుగుదొడ్లు, బస్సు నిలయాలను పరిశీలించి పరిశుభ్రత, నిర్వహణ, ప్రజలకు అందుతున్న సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు.అలాగే తడి-పొడి చెత్తను వేరు చేసి నిర్వహించే విధానం, పర్యావరణ పరిరక్షణ, నీటి వినియోగ నిర్వహణ, పారిశుద్ధ్య కార్యక్రమాల అమలుపై పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ విభాగంలోని పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా రాజలింగం కాలనీ, ఎర్రగట్టుగుట్ట , వెంకటేశ్వర కాలనీలలో తాగు నీటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. అలాగే బస్టాండ్ లో ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి మండల అధ్యక్షుడు మారం తిరుపతి, భారతీయ జనతా పార్టీ నాయకులు తాళ్ల రమేష్, దాసరి రాజు, పెద్దమ్మ నాగరాజు, కుంభకర్ సాయి, మున్సిపల్ సిబ్బంది, భద్రతా సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## క్రషర్ల నుండి పత్తిపాక గ్రామాన్ని కాపాడండి

- ఉప సర్పంచ్ సహా వార్డు సభ్యులు కలెక్టర్ కు వినతి.





**శాయంపేట మార్చి 16 ప్రజా జ్యోతి:** క్రషర్ల నుండి పత్తిపాక గ్రామాన్ని కాపాడాలని ఉప సర్పంచ్ సహా వార్డ్ మెంబర్లు ప్రజావాణిలో కలెక్టర్ కు వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం ఉప సర్పంచ్ వార్డు సభ్యులు మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా శ్రీ వెంకటేశ్వర స్టోన్ క్రషర్ నడుస్తున్నదని, దీనివల్ల పంట పొలాలు దెబ్బతింటున్నాయని, దుమ్ము దూళి పడి పంట దిగుబడి రావడం లేదని అన్నారు. పెద్ద పెద్ద బండలు పంట పొలాలను పడుతున్నాయని అన్నారు. దీనికి తోడు డాంబర్ ప్లాంటును పర్మిషన్ లేకుండా నడుపుతున్నారని అన్నారు. దీనివల్ల ప్రజలు శ్వాసకోశ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్రషర్ వల్ల ఇండ్లన్నీ పగుళ్లు పారుతున్నాయని, కొద్ది సంవత్సరాల లో కట్టుకున్న గూడు చెదిరిపోయే ప్రమాదం ఉందని అన్నారు. శబ్దాల వల్ల అడవులలో గుట్టలలో ఉండవలసిన జీవరాసులు ఇళ్లలోకి పంట పొలాలలోకి చేరి నాశనం చేస్తున్నాయని అన్నారు. ప్రజలు క్రషర్ డాంబర్ ప్లాంట్ తో ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల ప్రాణాలను ఆస్తులను పంటలను నష్టపరిచే శ్రీ వెంకటేశ్వర స్టోన్ క్రషర్ పర్మిషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కొత్తగా మరో క్రషర్ ఏర్పాటు చేస్తున్నారని దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ప్రజలకు చెడు కలిగించే ఆలోచనలు మానుకొని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుడుం రాజు నాలికె ప్రతాప్ పోతుగంటి ప్రమీల సారయ్య గజ్జిరాజు సాయి లక్ష్మి, కొడిమాల మహేందర్ గజ్జి రమేష్, గడ్డమీది హారతి చిట్టి రెడ్డి పద్మ జంగారెడ్డి ఐ రబోయిన స్వప్న రాజు కం దగట్ల ప్రవీణ్ కుమార్ స్రవంతి రాజు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

- : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా




**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 16 ( ప్రజాజ్యోతి ):** ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హల్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా 224 ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో ఫిర్యాదుదారుల నుంచి వచ్చిన వివిధ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదే విధంగా వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ ప్రజావాణిలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, డీఆర్‌డీఓ వసంత, డీఏఓ అంబికా సోనీ, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలుకై వినతి

**చిట్యాల( ప్రజా జ్యోతి ) మార్చి 16,** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో కాంగ్రెస్ హామీల అమలుకై తాసిల్దార్ కు బుర్ర వెంకటేష్ గౌడ్ వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందన్నారు.రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పుల బారిన పడుతున్నారని వ్యక్తం చేశారు తక్షణమే హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రావుల రాకేష్ మైదం శ్రీకాంత్ సుధ గాని శ్రీనివాస్ తీగల జగ్గయ్య చెక్క నరసయ్య మొగిలి రవీందర్ సురేష్ బిక్షపతి రాజేందర్ రవీందర్ ప్రభాకర్ శ్రీనివాస్ తిరుపతి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు



## హనుమాన్ దేవాలయంలో వేసిన టైల్స్ నిర్మాణ పనులను పరిశీలించిన చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి





**రాయపర్తి, మార్చి 16ప్రజా జ్యోతి**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామంలో సోమ వారంస్థానిక నాయకులు, గ్రామ పెద్దలు విన్నపం మేరకు స్థానిక హనుమాన్ దేవాలయం'లో ఫౌండేషన్ ఆధ్వర్యంలో టైల్స్ (బండ) నిర్మాణం, అభివృద్ధి పనులు చేపిస్తున్న సందర్భంగా, ఈ రోజు నిర్మాణ పనులను పరిశీలించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజి జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఐత రామ్ చందర్, పెరటి యాదవ రెడ్డి, చందు లక్ష్మన్ స్థానిక నాయకులు అయిన మాజీ సర్పంచ్ అనిరెడ్డి యకూబ్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు చేగురి మల్లేష్, పార్టీ ముఖ్య నాయకులు మేకల మహేష్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాధికారమే అన్ని సమస్యలకు పరిస్కారం

- **బహుజన పితమహుడు మన్యవార్ కాన్షిరాం ఆశయాలను కొనసాగిస్తాం**
- **ముంజాల రాజేందర్ గౌడ్**
- **ఏం ఏ,బి.ఈ డి, ఉస్మానియా యూనివర్సిటీ**
- **మహాత్మా జోతి బా పూలె నేషనల్ అవార్డు గ్రహీత**

**నర్సంపేట మార్చి 16 (ప్రజా జ్యోతి )** నర్సంపేట బహుజన రాజ్యాధికార సమితి రాష్ట్రకన్వీనర్, బీసీ ,ఎస్ సి,ఎస్ టి, జేఏసీ రాష్ట్రకో అడినేటర్,నర్సంపేట టౌన్ జ్యోతిబసు నగర్ కాలనీలో బహుజన పితామహుడు మన్యవర్ కాన్షిరాం 92వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బహుజన రాజ్యాధికార సమితి రాష్ట్ర గౌరవాధ్యక్షుడు, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కో–కన్వీనర్ రామగిరి యాదగిరి స్వామి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా బహుజన రాజ్యాధికార సమితి రాష్ట్ర కన్వీనర్, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కో–కన్వీనర్ ముంజాల రాజేందర్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముంజాల రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ, బహుజన సమాజానికి రాజకీయ అధికారం సాధించడమే అన్ని సమస్యలకు పరిష్కారమని మన్యవర్ కాన్షిరాం తన జీవితం బహుజనుల వర్గాల కోసం త్యాగం చేశారని అన్నారు. బహుజనులకు న్యాయం జరిగేలా మండల్ కమిషన్ అమలు కోసం 1990లో ఢిల్లీలో 45రోజులు దీక్షలు చేపట్టి, "మండల్ కమిషన్ అమలు కరో నహి కుర్చీ కాళీ కరో"అనే నినాదం తో ఢిల్లీ ని స్తంబింప చేశారు,1990లో వి పి సింగ్ ప్రభుత్వం లో బీసీ ల 27%రిజర్వేషన్స్ సాధించిన బహుజన వాది, ఆయన ఉద్యమం నడిపిన మహానేతగా ఆయన నిలిచారని తెలిపారు.దేశవ్యాప్తంగా పర్యటిస్తూ బహుజనులకు రాజకీయ అధికారం వచ్చినప్పుడే సమాజంలోని అసమానతలు తొలగుతాయని కాన్షిరాం ప్రజలకు చాటి చెప్పారని పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ బహుజన సమాజం అభివృద్ధికి ఆయన కృషి చేశారని అన్నారు.రాబోయే రోజుల్లో బహుజన రాజ్యాధికారం సాధించేందుకు బీసీ, ఎస్సీ, ఎస్టీ సమాజాలు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు, కాన్షిరాం వారసుడు విశారాధన్,బీసీ లకు 42%రిజర్వేషన్ సాదించాలంన్న, బుహుజన రాజ్యం తేవాలన్న అది బీసీ,ఎస్ సి, ఎస్ టి,జేఏసీ విశారాధన్ వల్లనే సాధ్యం అని అన్నారు . 2029 ఎన్నికల్లో బహుజన ఐక్యతతో ముందుకు సాగి రాజకీయ అధికారాన్ని సాధించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బెజ్జం రాజేష్, పిట్టల యాకయ్య, మేడిద కొమురయ్య, ఊర్సు సరోజన, మేడిద ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



## ఈద్గా అభివృద్ధి పనులను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్



**నర్సంపేట మార్చి 16 (ప్రజా జ్యోతి )** నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాలనలోనే మైనార్టీల అభివృద్ధి సాధ్యం అనిమున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్షి రామానంద్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని మాదన్నపేట రోడ్డు శివారులో గల ఈద్గా నందు జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్,వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా మున్సిపల్ కౌన్సిలర్లు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ.శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంతో.ఈద్గా మైదానంలో రంజాన్ పండుగ ప్రార్థనల కోసం సుమారు 50 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు సీసీ ప్లాట్ ఫాం నిర్మించడం జరిగిందని అన్నారు.సీసీ ప్లాట్ ఫాం నిర్మించడం ద్వారా మురికి లేదా గడ్డి వంటి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రార్థనలు ప్రశాంతంగా నిర్వహించు కోవచ్చునీ.. భక్తులకు చాలా సౌకర్యవంతంగా ఉంటుంది అని అన్నారు. అదేవిధంగా నీటి వసతి,విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తామని పరిసరాలు సుందరీకరణ చేస్తాం అని అన్నారు. ఈద్గా నందు మిగిలి ఉన్న అభివృద్ధి పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీరామోజు రోజా రాణి,సలోవుద్దీన్ అయుబ్ ఖాన్, ముత్తినేని వెంకన్న, భూక్య మాత్రు రాథోడ్, ఏపూరి శ్రీనివాస్ రెడ్డి, పున్నం నరసింహారెడ్డి, మస్జిద్ అధ్యక్షులు మసూద్ అలీ బేగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవోజు సదానందం,లాక్కార్స్ రమేష్, పాషా, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలలకు మండల స్థాయి ఎంపికలు పూర్తి

- **- 11 మంది విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక**
- **- మండల విద్యాశాఖ అధికారి ఎం. బిక్షపతి**



**పర్వతగిరి, మార్చి 16 (ప్రజాజ్యోతి )**తెలంగాణ రాష్ట్రంలో క్రీడా పాఠశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న మండల స్థాయి ఎంపిక ప్రక్రియ పర్వతగిరి మండలంలో విజయవంతంగా పూర్తయ్యిందని మండల విద్యాశాఖ అధికారి ఎం. బిక్షపతి తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని ఆర్డీఎఫ్ కల్లెడ పాఠశాలలో నిర్వహించిన ఎంపిక ప్రక్రియకు మండల విద్యాశాఖ అధికారి ఎం. బిక్షపతి మరియు పర్వతగిరి ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కె. నవీన్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ఎంపికల ప్రక్రియలో పాల్గొన్న విద్యార్థుల ప్రతిభను పరిశీలించి మొత్తం 11 మంది విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. జిల్లా స్థాయి ఎంపిక పరీక్షలు ఈ నెల 28వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసి క్రీడా పాఠశాలల్లో ప్రవేశం కల్పిస్తారని వివరించారు. క్రీడల్లో ప్రతిభ ఉన్న విద్యార్థులకు ప్రభుత్వం ప్రత్యేక అవకాశాలు కల్పిస్తోందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చూపాలని ఎం. బిక్షపతి సూచించారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల ఫిజికల్ డైరెక్టర్లు పి. అనిల్, ఎం. వెంకటేశ్వర్లు, ఎం.డి. పాషా, విజయలక్ష్మి , సురేష్, రాజు, సునీల్ పాల్గొన్నారు.

## పేదింటి బిడ్డకు మేనమామైన వేళ

- **కార్యకర్త పుత్రిక కర్ణవేదనంలో మాజీ ఎమ్మెల్యే**





**మహాముత్తారం,మార్చి 16. ప్రజాజ్యోతి**మండలంలోని స్తంభంపల్లి గ్రామానికి చెందిన గోషిక అరుణ కుమార్తె వైష్ణవి కర్ణవేదన వేడుకలు సోమవారం జరుగగా ఈవేడుకల్లో ఆచిన్నారికి మేనమామలా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ముందుండి కర్ణవేదన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. ఎక్కడైనా ఒక రాజకీయ నాయకుడు తన కార్యకర్త ఇంట్లో జరిగే వేడుకలకు వీఐపీల వచ్చి వెళ్తుంటారే కానీ ఆ కుటుంబంలో ఒక సభ్యుడిలా ఉండి ఆ ఇంటిలో ఒక స్థానాన్ని తీసుకుని ముందుకు నడిపించడం ఎక్కడా చూడలేదని, ఇది మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గొప్పతనమంటూ స్థానికులు చర్చించుకుంటున్నారు. ఆయన వెంట పలు గ్రామాల సర్పంచులు మండల నాయకులు తదితరులు ఉన్నారు.

## బేడ, బుడగ జంగాలకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి

- **రాష్ట్ర అధ్యక్షుడు సిరిపాటి వేణు**



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి మార్చి 16.** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చిట్యాల మండలంలో చిట్యాల చల్లగరిగే నైన్ పాక గ్రామాల్లో గత 40 సంవత్సరాల నుండి బేడ బుడగ జంగం కులానికి సంబంధించిన వారు నివసిస్తున్నారు. వీరు 1950 లో నే ఎస్సీ లుగా గుర్తించబడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎస్సీ వర్గీకరణలో భాగంగా గ్రూప్ 1 లో క్రమ సంఖ్య 2 లో బేడ, బుడగ జంగం కులానికి చెందిన వారిగా పొందుపరిచారు. కానీ తెలంగాణలోని వివిధ జిల్లాల్లో ,వివిధ మండలాల్లో ఇతర కులానికి సంబంధించిన వారు వీరిని ఎస్సీలుగా కాకుండా వేరే కులానికి చెందిన వారిని తప్పుడు ప్రచారం చేయడం జరుగుతుంది .ఇందుకు ఉదాహరణగా చిట్యాల చల్లగరిగే, నైన్ పాక గ్రామాల్లో ఈ తప్పుడు ప్రచారం చేయడం జరుగుతుంది. ఇట్టి విషయంలో ఆయా మండలాలలో ఉన్న అధికారులు వీరికి సహకరించడం లేదు. విద్యాపరంగా, ఉద్యోగ పరంగా ,రాజకీయ పరంగా ఎదగాలంటే కులదృవీకరణ పత్రం అవసరము .కావున మా యందు దయ తలచి మాకు ఎస్సీ కుల ద్రవీకరణ పత్రాలు మంజూరు చేయాలని గ్రీవెన్స్ లో అడిషనల్ కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది .ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు సిరిపాటి వేణు మాట్లాడుతూ ,రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జయశంకర్ జిల్లాలో బేడ బుడగ జంగాల పై చూపే వివక్షను తొలగించి మాకు ధ్రువీకరణ పత్రాలు అందజేయాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేర్ల చందు, పురాణం సారయ్య, లింగమూర్తి, సంపత్, ప్రభాకర్, నాగరాజు ,లక్ష్మణ్ తో పాటు చిత్తారి సమ్మయ్య, వెంకట స్వామి, తిరుపతి, తూర్పాటి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన రోజు పురస్కరించుకొని బుక్స్ పెన్నులు పంపిణీ



**మహా ముత్తారం,మార్చి 16.ప్రజా జ్యోతి** పోలారం వార్డు సభ్యులు వేల్పుల రాజేశ్వరి సంతోష్ ల కుమారుడు మోక్షిత్ పుట్టిన రోజు సందర్భంగా ఉట్లపల్లి ప్రాథమిక పాఠశాలలో బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఏనుగు మౌనిక రాజేందర్ పాల్గొన్నారు.

# మోదీ ప్రభుత్వ వైఫల్య కారణమే గ్యాస్ సిలిండర్ల సరఫరా ఇబ్బంది

- పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి
- యుద్ధం వెంటనే ఆపివేయాలి, ట్రంపుకు వ్యతిరేకంగా నినాదాలు
- నరేంద్ర మోడీ మౌనం వీడాలి
- సిపిఐ పట్టణ కార్యదర్శి
- సోతుకు ప్రవీణ్ కుమార్



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, మార్చి 16.** పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద సిపిఐ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ముందుగా కొమురయ్య భవన్ నుండి అంబేద్కర్ కూడలి వరకు ఎర్రజెండాలతో ర్యాలీ తీశారు. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఇస్లామిక్ దేశమైన ఇరాన్ పై అమెరికా యుద్ధం చేస్తుంది ఆ కారణంతో క్రూడ్ ఆయిల్ ధరలు కొరత ఉందని గ్యాస్ ధరలు పెంచడం మోదీ ప్రభుత్వానికి అంత మంచిది కాదని ఆయన మండిపడ్డారు. ఇరాన్ భారత మిత్ర దేశమని భారత్ కుఎప్పుడు సహకరిస్తూ వస్తున్న ఇరాన్ ను వదిలేసి అగ్రరాజ్యమైన అమెరికా సంకనికి కూర్చోవడం భారత ప్రధాని మోడీకిసరైనది కాదు ఆయన ఈతవు పలికారు. నరేంద్ర మోడీ వైపల్య కారణంగానే గ్యాస్ సిలిండర్ల సరఫరా కొరత ఏర్పడుతుందన్నారు. అమెరికా దేశ అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ మాటలు వింటే భారతదేశానికి అపారమైన నష్టం వాటిలుతుంది అది భవిష్యత్తులో భారతదేశానికి ముప్పు తలపెట్టి అవకాశం ఉందని దాన్ని మోది ప్రభుత్వం పసిగట్టి మసులుకుంటే మంచిదని తెలిపారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గోదావరి ఒడ్డున గ్యాస్ నిక్షేపాలను ఆదానికి కట్టబెట్టి పైప్ లైన్ల ద్వారా గుజరాత్ రాష్ట్రానికి తరలించకపోతున్నారు అని ఆయన ఆరోపించారు. ఇప్పటికే పెరిగే ధరలని నియంత్రించలేని మోడీ గ్యాస్ ధరలు పెంచి ములిగేనకపై తాటికాయ పడ్డట్టుగా ప్రజలపై పారాలు మోపడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. వెంటనే పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని అమెరికా ఇజ్రాయిల్ ఉచ్చులో చిక్కుకోవద్దని భారత దేశ సారా బహుమత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం పై ఉందని ఆ దిశగా పయనించాలని లేని యెడల యావత్ భారతదేశం ఉన్న 140 కోట్ల మంది జనాభా ముందు బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం దోషిగా నిలబడాల్సి వస్తుందని ఆయన తెలియజేశారు. ఎవరు ఏమనుకున్నా పర్వాలేదు అధికారం ఉంది మేము ఏమైనా చేస్తామని మోడీ ప్రభుత్వం ఆలోచన చేస్తే బిజెపి పట్టావో అని దేశ ప్రజలు మొత్తం బిజెపి ప్రభుత్వంపై తిరగబడక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వేముల శ్రీకాంత్, నేరెళ్ల జోసెఫ్, యాకుబ్ పాషా, గోలి లావణ్య, ఎండి సాబీర్, పొనగంటి లావణ్య, పోతుగంటి స్వప్న, శ్రావణి, పెద్దమాముల సంధ్య, పద్మ, గంపరాజు, రమేష్ చారి, పాండవుల రాజేశ్వరి, తదితరులు సిపిఐ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన బీజేపీ నాయకులు



**వర్ధన్నపేట మార్చి 16, ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా, వర్ధన్నపేటలో బీజేపీ నాయకులు సోమవారం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి పలు ప్రజా సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. బీజేపీ మండల అధ్యక్షురాలు కొండేటి అనిత–సత్యం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో యువతకు నిరుద్యోగ భృతి అందిస్తామని హామీ ఇచ్చినా గత రెండున్నర సంవత్సరాలుగా ఆ హామీ అమలు కాలేదని విమర్శించారు. అర్హులైన యువతకు వెంటనే నిరుద్యోగ భృతి కల్పించడంతో పాటు ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని, త్వరితగతిన ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు కొత్త పెన్షన్లు మంజూరు చేసి వెంటనే చెల్లింపులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. వర్ధన్నపేటలో నిర్లక్ష్యానికి గురైన 100 పడకల ఆసుపత్రి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వంటి అభివృద్ధి పనులను తక్షణమే పూర్తి చేయాలని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని, పట్టణంలో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్, జిల్లా కార్యదర్శి రాయపురపు కుమారస్వామి, నాయకులు నాంపల్లి యాకయ్య, పెద్దురి రాజ్‌కుమార్, కుందూరు మహేందర్ రెడ్డి, మండల యువమోర్చా అధ్యక్షుడు పెందోట అడుప రాజు, రాజు, కృష్ణవేణి, రంజన్, సంపత్ దేవేందర్ రావు, ఇల్లంద శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ సట్ల అనిల్, చెంగల చిరంజీవి, బండారు ప్రశాంత్, కొండేటి బాబు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నీటి వీడ్కోలు

- భవన నిర్మాణ కార్మికుడి మృతి
- తండ్రికి తలకొరివి పెట్టిన కుమార్తె
- భవన నిర్మాణ సంఘం తరపున బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయంగా
- ప్రభుత్వం మరియు ఉన్నతాధికారులు స్పందించి మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలన్న భవన నిర్మాణ సంఘం
- చేతిలో మట్టి కుండ పట్టుకొని తండ్రికి కన్నీటి వీడ్కోలు పలుకుతున్న దృశ్యం
- గ్రామస్తులను కంటతడి పెట్టించింది.



**చెన్నారావుపేట మార్చి 16 (ప్రజా జ్యోతి)** చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు జెట్టబోయిన విజేందర్ (40) అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆదివారం తుదిశ్వాస విడిచారు. విజేందర్ మృతి ఆ కుటుంబంలో తీరని శోకాన్ని నింపింది. విజేందర్ మృతదేహానికి భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బండి ఉపేందర్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం తరపున బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా రూ. 5,000 నగదును అందజేశారు. ప్రభుత్వం మరియు ఉన్నతాధికారులు స్పందించి మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని వారు కోరారు. విజేందర్‌కు కుమారులు లేకపోవడంతో, ఆయన పెద్ద కుమార్తె తండ్రికి అంతిమ సంస్కారాలు నిర్వహించి తలకొరివి పెట్టింది. చిదిమిన పూలలాంటి చిన్నారి, చేతిలో మట్టి కుండ పట్టుకుని తండ్రికి కన్నీటి వీడ్కోలు పలుకుతున్న దృశ్యం అక్కడున్న వారందరినీ కంటతడి పెట్టించింది. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు తెప్పే రమేష్, శ్రీను, అశోక్, వీరేందర్, అమిరోద్దీన్, వీరస్వామి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేరూరు వైద్యశాలలో మెగా వైద్య శిబిరం





**వాజేడు, మార్చి 16, (ప్రజాజ్యోతి):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు ప్రభుత్వ వైద్యశాలలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని పేరూరు గ్రామపంచాయతీ సర్పంచ్ గొడ్డె సరోజిని చేతుల మీదుగా సోమవారం ప్రారంభించి ప్రత్యేక వైద్య నిపుణులు 130 మంది రోగులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. ఈ మెగా వైద్య శిబిరంలో గర్భవతులు, బాలింతలు, చిన్నపిల్లలు, బీపీ, షుగర్, దగ్గు, జలుబు, జ్వరం, దంత సమస్యలు, కంటి సమస్యలు, ఎముకల సమస్యలు, తదితర వ్యాధులు ఉన్నటువంటి వారు పరీక్షించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో ప్రత్యేక స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ విద్యా రాణి, పీడియాట్రిషన్ డాక్టర్ జనార్ధన్, జనరల్ వైద్యులు డాక్టర్ అత్యుమ్ కుమార్, దంత వైద్యులు డాక్టర్ హరీష్, కంటి వైద్యులు డాక్టర్ రచన, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ రాజ్ కుమార్ లు రోగులను పరీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఆసుపత్రి ప్రత్యేక వైద్యాధికారులు మాట్లాడుతూ రక్తహీనత ఉన్నవారు పోషకాహారం తీసుకుంటూ సూచించబడిన కాల్షియం, ఐరన్ మాత్రలు వాడాలని, తగు జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని, జీవనశైలిలో వచ్చిన మార్పుల వలన అలాగే వయస్సు పైబడిన వారిలో హైపర్ టెన్షన్, డయాబెటిక్ లు ఉన్నాయని, శరీర వ్యాయామం, యోగ చేసుకుంటూ మంచి ఆహారం తీసుకోవాలని, అలాగే ఏవైనా సమస్యలు ఉంటే మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆసుపత్రికి రావాలని రోగులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పేరూరు ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ తరుణ్, గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ తాడూరి సంపత్, గ్రామపంచాయతీ సిబ్బంది, పేరూరు సిహెచ్సి పరిధిలోని ప్రజలు, వైద్య సిబ్బంది హెచ్ఈఓ వేణుగోపాలకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ లు శ్రీను, తిరుపతి, జయంత్ లాల్, ఏఎన్ఎంలు శారద, రాజ్యలక్ష్మి , సుమలత, నర్సింగ్ ఆఫీసర్ రమాదేవి, పాల్గొన్నారు.

## మిత్రమా నీకు మేమున్నాం..

- బాల్యమిత్రుల అపూర్వ దాతృత్వం!
- స్నేహమంటే కేవలం కలిసి తిరగడం మాత్రమే కాదు
- ఆపదలో ఉన్న మిత్రుడికి చేయూతనివ్వడం అని చాటి చెప్పిన మిత్ర బృందం
- ఆర్థిక సహాయంగా 20 వేల రూపాయలు అందజేత



**చెన్నారావుపేట మార్చి 16 (ప్రజా జ్యోతి)** చదువుకునే రోజుల్లో పంచుకున్న జ్ఞాపకాలే కాదు, కష్టాల్లో ఉన్నప్పుడు పంచుకునే బాధ్యత కూడా స్నేహమే అని నిరూపించారు కొందరు యువకులు, అ నారోగ్యంతో బాధపడుతున్న తమ బాల్యమిత్రుడిని ఆదుకుని, తోటివారికి ఆదర్శంగా నిలిచారు. అమీనాబాద్ గ్రామానికి చెందిన శీలం రాజు గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. వైద్య ఖర్చుల కోసం ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఆయన బాల్యమిత్రులు చలించిపోయారు. తామంతా ఒక్కటై మిత్రమా.. నీకు మేమున్నాం అంటూ భరోసా ఇచ్చారు. ఈ క్రమంలో మిత్రులందరూ కలిసి తమకు తోచిన విధంగా విరాళాలు సేకరించి, మొత్తం 20,000/- రూపాయల నగదును సమకూర్చారు. సోమవారం ఉదయం రాజు నివాసానికి వెళ్లిన మిత్రబృందం, ఆయన కుటుంబ సభ్యుల సమక్షంలో ఈ ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కష్టకాలంలో అండగా నిలిచిన స్నేహితుల చొరవను చూసి రాజు కుటుంబ సభ్యులు భావోద్వేగానికి లోనై, వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధన సురేష్, అమ్మ రాజేష్, మురహరి రవి, ఊరుగొండ లింగ స్వామి, అముడగాని సురేందర్, పెంతల రమేష్, మొగులోజు మురళి, ఆర్ష రత్నాకర్, కలకోటి రాజేంద్ర చారి, సౌరపు సదయ్య, మరియు బానోతు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ గుగులోత్ వీరేష్ నాయక్



**కొడకండ్ల, మార్చి 16 (ప్రజా జ్యోతి):** కొడకండ్ల మండలంలోని గుమ్మల బండ తండా గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను గ్రామ సర్పంచ్ గుగులోత్ వీరేష్ నాయక్ సోమవారం ప్రారంభించారు. గ్రామ అభివృద్ధి, గ్రామీణ కార్మికులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ఈ పనులను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు స్థానిక కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించబడుతున్నాయని అధికారులు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ గ్రామస్తులను కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, ఉప సర్పంచ్ సౌమిత్రి, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి హామీ పథకం లబ్దిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గిరిజన తండాలో ఆధ్యాత్మిక శోభ



**నల్లబెల్లి, మార్చి 16 (ప్రజా జ్యోతి):** మండలంలోని బుచ్చిరెడ్డిపల్లిలో ఆదివారం సాయంత్రం ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన దుర్గమ్మ గుడి పండుగవేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.సర్పంచ్ భూక్య భద్రమ్మ బహుసింగ్ ఈ ఉత్సవాలనుప్రారంభించగా, గ్రామ మహిళలు అర్ధరాత్రి అమ్మ వారికిభక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. సోమవారంఎల్లమ్మ తల్లికి ప్రత్యేక బోనాల సమర్పణ కార్యక్రమంనిర్వహించరు. విగ్రహ ప్రతిష్ఠా వేడుకలతోగ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## టీటీకేఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడికి ఘనస్వాగతం

- జెండా ఆవిష్కరణ




**నెక్కొండ, మార్చి 16 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర తురక కాషా సంక్షేమ సంఘం బలోపేతం లక్ష్యంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బడే సాబ్ కు నెక్కొండ వాస్తవ్యులు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ ఆధ్వర్యంలో నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు షరీఫ్, అలీం, లీగల్ అడ్వైజర్ యామీన్ భాషా మరియు ఇతర రాష్ట్ర స్థాయి నాయకులను జిల్లా అధ్యక్షుడు హుస్సేన్, షేక్ యాకుబ్ సత్కరించి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సంఘం భవిష్యత్తు కార్యాచరణ మరియు బలోపేతంపై కీలక చర్చలు జరిపారు. ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యాచరణను విజయవంతం చేద్దాం

**కన్నాయిగూడెం, మార్చి 16 (ప్రజా జ్యోతి ):** కన్నాయిగూడెం మండల కేంద్రంలోని రైతు వేదికలో "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి ఎం వెంకటనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే కాకుండా భవిష్యత్ అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు ఈ 99 రోజుల ప్రత్యేక కార్యాచరణను ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర్ టి.ఎస్. ప్రత్యేకంగా సమీక్షిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకొని మండలంలోని ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.అనంతరం మండల డిప్యూటీ తహసీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న వివిధ సేవలను వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న పథకాలు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి వివరించారు. మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ తరపున కన్నాయిగూడెం ఐసీడీఎస్ సూపర్వైజర్ శ్రీమతి బి. పుష్పావతి మాట్లాడుతూ ఐసీడీఎస్ ద్వారా మండలంలో అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, టేక్ హోమ్ రేషన్ (టీహెచ్ఆర్) పొందుతున్న చిన్నారులు మరియు ప్రీ స్కూల్ పిల్లలకు అందిస్తున్న సేవలను వివరించారు. ముఖ్యంగా మండలంలో ఉన్న ఎస్ఏఎమ్, ఎంఏఎం పిల్లల వివరాలను తెలియజేసి, వారికి సరైన పోషకాహారం అందించి సాధారణ స్థితికి తీసుకురావడానికి సర్పంచులు, ఇతర శాఖల అధికారుల సహకారం అవసరమని తెలిపారు. అందరి సహకారంతో పోషకాహార లోపం లేని ములుగు జిల్లాను సాధిద్దామని పిలుపునిచ్చారు. తదనంతరం జిల్లా బాలల పరిరక్షణ విభాగం పరిరక్షణ అధికారి ఎన్. హరికృష్ణ మాట్లాడుతూ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ దానసరి అనసూయ (సీతక్క) ములుగు జిల్లాను బాల్య వివాహాలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఉన్నారని తెలిపారు. బాల్య వివాహాలు ముఖ్యంగా బాలికల భవిష్యత్తును దెబ్బ తీసే ప్రమాదకరమైన చర్యలని పేర్కొన్నారు. "బాల్య వివాహం – బతుకు ఆగం" అనే నినాదంతో ములుగు జిల్లాలో బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాలని మంత్రి పిలుపునిచ్చారని చెప్పారు.బాల్య వివాహ నిరోధ చట్టం – 2006 ప్రకారం చట్టాన్ని ఉల్లంఘించిన వారికి రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.1 లక్ష జరిమానా విధించబడుతుందని వివరించారు. అలాగే బాల కార్మిక నిషేధం మరియు క్రమబద్ధీకరణ చట్టం – 2016, పోక్సో చట్టం – 2012, అక్రమ దత్తత మరియు చట్టబద్ధ దత్తత విధానాల గురించి అవగాహన కల్పించారు.గ్రామ స్థాయిలో బాలల హక్కుల పరిరక్షణ కోసం గ్రామ సర్పంచ్ అధ్యక్షతన గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ (వీసీపీసీ) పనిచేస్తుందని, ఆ కమిటీ బాధ్యతలు మరియు విధులను వివరించారు. గ్రామ సర్పంచులు మరియు అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేసి ములుగు జిల్లాను బాలల స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దాలని కోరారు.చివరగా చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్ ఎన్. గీత మాట్లాడుతూ చైల్డ్ హెల్ప్ లైన్ 1098 మరియు 112 టోల్ ఫ్రీ నంబర్లపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, మండల వ్యవసాయ అధికారి, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ, పశువైద్య శాఖ, విద్యుత్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యా శాఖ, డీఆర్డీఏ–ఐకేపీ, గృహనిర్మాణ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, ఎంఎన్ఆర్ఈజీఏ, రెవెన్యూ శాఖతో పాటు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.



## రామాలయం గుడి అభివృద్ధి కి మట్టి పోయడం జరిగింది

- దందా చేశారన్న ఆరోపణలు అసత్యం
- బయట కమర్షియల్ గా మట్టి అమ్ముకుంటున్న విషయం తమకు తెలియదు
- రామాలయం చైర్మన్ అలువాల శ్రీనివాస్





**ఏటూర్ నాగారం మార్చి 16 ప్రజా జ్యోతి** ఏటూరునాగారం మండల కేంద్రంలోని మేడారం శివారు ప్రాంతంలో ఎర్ర కుంట చెరువు నుండి రామాలయం పేరుతో మట్టి దందా జరుగుతోందని వస్తున్న ఆరోపణలను రామాలయం చైర్మన్ అలువాల శ్రీనివాస్ ఖండించారు. బయట కమర్షియల్ గా మట్టి అమ్ముకుంటున్న విషయం తమకు తెలియదని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడి పేరును ఉపయోగించి ఎలాంటి అక్రమ మట్టి తవ్వకాలు లేదా దందాలు నిర్వహించలేదని స్పష్టం చేశారు.కొంతమంది వ్యక్తులు నిరాధార ఆరోపణలు చేస్తూ రామాలయం ప్రతిష్టను దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నారని ఆయన తెలిపారు. రామాలయం పనుల విషయంలో అన్ని కార్యక్రమాలు చట్టబద్ధంగా మరియు గ్రామ ప్రజల సహకారంతోనే జరుగుతున్నాయని చెప్పారు.గుడి అభివృద్ధి కోసం మాత్రమే పనులు జరుగుతున్నాయని, దానిని తప్పుగా ప్రచారం చేయడం సరికాదని చైర్మన్ పేర్కొన్నారు. ఎలాంటి అక్రమాలు జరిగాయని ఎవరైనా నిరూపిస్తే సంబంధిత అధికారుల విచారణకు సహకరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు.రామాలయం పేరు ప్రతిష్టను దెబ్బతీసేలా తప్పుడు ప్రచారం చేయకుండా వాస్తవాలను తెలుసుకుని స్పందించాలని గ్రామ ప్రజలను ఆయన కోరారు.

## చిన్నారి రిషితను ఆశీర్వదించిన... చిట్యాల

- కర్ణ వేదన కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి

**నల్లబెల్లి, మార్చి 16(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని నందిగామ గ్రామంలో కొమ్ము రమ్య.తిరుపతి దంపతుల కుమార్తె రిషిత కర్ణవేదన (చెవుల కుట్టు) వేడుక సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, చిన్నారిని ఆశీర్వదించారు. రిషిత ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.ప్రజాప్రతినిధులు, నేతల సందడి ఈ వేడుకకు వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు భారీగా తరలివచ్చారు. కార్యక్రమంలో నల్లబెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని మహేష్, నందిగామ గ్రామ అధ్యక్షుడు జంగిలి మోహన్, రేలకుంట గ్రామ అధ్యక్షుడు వెంగళదాసు రమేష్, గ్రామ సర్పంచ్ భూక్య భాస్కర్, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు కందికొండ రాములు పాల్గొన్నారు.కలం ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఈ వేడుకలో ప్రత్యేకంగా నిలిచారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొమ్మురాజు, గౌరవ అధ్యక్షుడు బచ్చు కిరణ్ కుమార్, ఉపాధ్యక్షుడు పడాల మురళి, ప్రధాన కార్యదర్శి వోల్లాజీ సురేష్, సహాయ కార్యదర్శి జహంగీర్ పాషా. మూడు రవి, వాంకుడోత్ రాజేష్, గ్రామ పార్టీ నాయకులు వైనాల పవన్, మర్రి నాగరాజు, మోరే రాజేశ్వర్ రావు, కంచ రవి, కంచ బిక్షపతి, కందకట్ల సుధాకర్ తదితరులతో పాటు గ్రామస్తులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వాహనదారులు సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలి

- రోడ్డు ప్రమాధాలపై అవగాహన అవసరం
- ప్రొఫెషనల్ ఎస్సై తిరుపతి రెడ్డి




**వెంకటాపురం,మార్చి 16 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న 2026 రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రొఫెషనల్ ఎస్సై తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో వెంకటాపురం బస్టాండ్ సెంటర్లో ఆటో,కార్ డ్రైవర్లకు యువతి,యువకులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలను తగ్గించడం,ప్రాణ నష్టాన్ని నివారించడం,ప్రతి పౌరుడిలో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ ప్రవర్తనను పెంపొందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు.రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు తమ కుటుంబ సభ్యులను,బంధువులను కోల్పోతున్న దురదృష్టకర పరిస్థితుల నేపథ్యంలో ప్రతి ప్రయాణం సురక్షితంగా–ప్రతి వ్యక్తి సజీవంగా గమ్యానికి చేరుకోవాలి అనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించబడుతోందని స్పష్టం చేశారు.రోడ్లపై ప్రయాణించే వాహనదారులు,ప్రయాణికులకు కొన్ని ముఖ్య సూచనలు తెలియజేశారు.ద్విచక్ర వాహనదారులు,వెనుక కూర్చునే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.కారులో ముందు,వెనుక సీట్లలో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి.వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించరాదు.మద్యం సేవించి వాహనం నడపరాదు.సిగ్నల్ జంపింగ్,తప్పుదారి ప్రయాణం,అధిక వేగంతో వాహనాలు నడపరాదు.పాదచారుల భద్రతను గౌరవిస్తూ జీబ్రా క్రాసింగ్‌ను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు.ప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలను స్వచ్ఛందంగా పాటించి,తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని విజ్ఞప్తి చేశారు.ఒక చిన్న నిర్లక్ష్యం ఒక కుటుంబాన్ని జీవితాంతం బాధలో ముంచుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిడెం మోహన్ రావు హాజరై మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించినప్పుడే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందని తెలిపారు."హెల్మెట్–సీట్‌బెల్ట్–సురక్షిత ప్రయాణం సజీవంగా గమ్యం”అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పోలీస్ శాఖతో కలిసి ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రజలను అయన కోరారు.ఈ కార్యక్రమంలో యువతి, యువకులు,ఆటో డ్రైవర్,లు ద్విచక్ర వాహనదారులు, పోలీస్ సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి చిన్నారుల చదువుకు మెపా భరోసా



**చెన్నారావుపేట మార్చి 16 (ప్రజా జ్యోతి)** చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన చెట్టబోయిన విజేందర్ ముదిరాజ్ (40) బ్రెయిన్ స్ట్రోక్‌తో చికిత్స పొందుతూ ఆదివారం కన్నుమూశారు. మేస్త్రి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న విజేందర్ అకాల మరణంతో భార్య స్వప్న, కూతుళ్లు వైష్ణవి (9వ తరగతి), అక్షయ (6వ తరగతి) అనాథలయ్యారు.విషయం తెలుసుకున్న మెపా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం రాజు ముదిరాజ్ సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తండ్రిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న చిన్నారులను చూసి వారు చలించిపోయారు.వైష్ణవి, అక్షయల ఉన్నత చదువుల బాధ్యతను 'మెపా' తీసుకుంటుందని నాయకులు హామీ ఇచ్చారు.ఆపదలో ఉన్న ముదిరాజ్ కుటుంబాలను ఆదుకోవడానికి కుల బాంధవులందరూ ఏకం కావాలని పులి దేవేందర్ పిలుపునిచ్చారు.నెల రోజులుగా ఆసుపత్రి ఖర్చుల కోసం ఇబ్బంది పడి, చివరకు ప్రాణాలను కాపాడుకోలేకపోవడం పట్ల వారు విచారం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు కుల పెద్దలు, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాయపర్తిలో అంగడి సంత వేలం

- గ్రామపంచాయతీ సర్పంచ్ సహేంద్ర బిక్షపతి

**రాయపర్తి మార్చి 16 ప్రజా జ్యోతి** రాయపర్తి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గతవారం వాయిదా పడిన వారాంతపు సొంత అంగడి వేలం నిర్వహించడం జరుగుతుందని అలాగే గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించే గ్రామ పంచాయితీ కాంప్లెక్స్ భవనాల లో వ్యాపారం చేసుకోవడానికి గాను వేలం కూడా నిర్వహిస్తామని గ్రామ సర్పంచ్ సహేంద్ర బిక్షపతి, కార్యదర్శి వినోద్, కారోభర్ రామచంద్రయ్యలు ఒక ప్రకటనలో తెలిపారు వేలంలో పాల్గొనే వారు ఉదయం ఎనిమిది గంటలకల్లా గ్రామపంచాయతీ కార్యాలయానికి రావలసిందిగా కోరారు.

## పిడిఎస్ బియ్యం పట్టుకున్న ములుగు పోలీసులు



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలోని మార్కెట్ సమీపంలో గల సయ్యద్ రఫీ అనే వ్యక్తి ఇంట్లో 28.55 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ ను ములుగు పోలీసులు పట్టుకున్నారు. ములుగు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సయ్యద్ రఫీ,జాకారంకు చెందిన ఇండ్ల శంకర్ అనే వ్యక్తులు ఇద్దరు కలిసి ములుగులో,చుట్టుపక్కల ప్రాంతాల్లో వినియోగదారులు రేషన్ షాపు నుండి ప్రభుత్వం సరఫరా చేసే బియ్యాన్ని తక్కువ ధరకు కొని వాటిని మహారాష్ట్రకు ఎగుమతి చేయడం జరుగుతుందనే సమాచారం అందిందని అన్నారు.ములుగు ఎస్సై యు.ఉపేందర్ రావు తన సిబ్బందితో దాడులు నిర్వహించగా సయ్యద్ రఫీ అనే వ్యక్తి ఇంట్లో 28.55 క్వింటాళ్ల అక్రమంగా నిల్వ చేసిన ప్రభుత్వం సరఫరా చేసే బియ్యాన్నిపట్టుకున్నట్లు తెలిపారు.వెంటనే ఆ బియ్యాన్ని నిబంధనల ప్రకారం ప్రభుత్వ గోదాంకు తరలించడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా రఫీపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.ఈదాడిలో ములుగు సెకండ్ ఎస్సై బి. చంద్రశేఖర్,సివిల్,టిజీఎస్పీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణం

- చట్టాలను తుంగలో తొక్కుతున్న అధికారులు?
- వందలాది ట్రాక్టర్లతో మట్టి అక్రమ తరలింపు
- గ్రామ పంచాయతీ అనుమతుల పేరుతో లక్షల్లో వసూళ్ళు
- పట్టించుకోని అధికారులు



**ఏటూర్ నాగారం మార్చి 16 ప్రజా జ్యోతి** ఏజెన్సీ ప్రాంతాల్లో అమలులో ఉన్న చట్టాలను పట్టించుకోకుండా కొందరు అక్రమంగా కమర్షియల్ బహుళ అంతస్తుల భవనాల నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అనుమతులు లేకుండానే నిర్మాణ పనులు కొనసాగుతుండగా, అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.స్థానికుల వివరాల ప్రకారం నిర్మాణ స్థలానికి వందలాది ట్రాక్టర్ల ద్వారా భారీగా మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని చెబుతున్నారు. అయితే ఈ మట్టి తరలింపుకు సంబంధించి సరైన అనుమతులు లేకుండానే పనులు కొనసాగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.అంతేకాకుండా గ్రామ పంచాయతీ ఇంటి అనుమతుల పేరుతో కొందరు మధ్యవర్తులు లక్షల రూపాయలు ముడుపులుగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయినప్పటికీ సంబంధిత శాఖల అధికారులు ఈ వ్యవహారాన్ని పట్టించుకోకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లో భూముల పరిరక్షణ కోసం అమల్లో ఉన్న 1/70 చట్టం ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ఏరియాస్ ల్యాండ్ ట్రాన్స్ ఫర్ రెగ్యులేషన్) ప్రకారం గిరిజనుల భూములను గిరిజనేతరులు కొనుగోలు చేయడం లేదా వినియోగించడం నిషేధం. అలాగే పిసా చట్టం ప్రకారం గ్రామ సభ అనుమతి లేకుండా ఏజెన్సీ ప్రాంతాల్లో ఇలాంటి నిర్మాణాలు చేపట్టరాదు.అయితే ఈ చట్టాలను పూర్తిగా తుంగలో తొక్కుతూ నిర్మాణాలు కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులకు ఈ అక్రమ నిర్మాణాలు కనిపించడం లేదా? లేకపోతే ఉద్దేశపూర్వకంగా పట్టించుకోవడం లేదా? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే అక్రమంగా తరలించిన మట్టిపై కూడా విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గ్రామాల్లో ట్రాన్స్ఫార్మర్‌లకు రక్షణ కరువు

- విద్యుత్ శాఖ నిబంధనలు అమలు ఎక్కడ?
- ఇండ్ల మధ్యలో ప్రమాదకరంగా ట్రాన్స్ఫార్మర్‌లు
- మీటర్లు లేకుండా విద్యుత్ చోరీ చేస్తున్న బడ్డీ కొట్టు వ్యాపారులు




**ఏటూర్ నాగారం మార్చి 16 ప్రజా జ్యోతి** మండలంలోనీ ఆయా గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌లకు సరైన రక్షణ లేకపోవడం ప్రజల్లో తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది. కొన్ని గ్రామాల్లో ట్రాన్స్ఫార్మర్‌లను గ్రామం నడిబొడ్డున ఇండ్ల మధ్యలోనే ఏర్పాటు చేయడం వల్ల ఎప్పుడైనా ప్రమాదం జరిగే పరిస్థితి నెలకొంది. చిన్నపిల్లలు, ప్రజలు ఎప్పుడైనా ట్రాన్స్ఫార్మర్‌కు దగ్గరగా వెళ్లే అవకాశం ఉండటంతో భద్రతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఇంకా కొన్ని ప్రాంతాల్లో ట్రాన్స్ఫార్మర్‌ల వద్ద అక్రమంగా విద్యుత్ వినియోగం జరుగుతున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. బడ్డీ కొట్టు వ్యాపారులు విద్యుత్ మీటర్లు లేకుండానే నేరుగా ట్రాన్స్ఫార్మర్ లైన్ నుండి కరెంట్ తీసుకొని దుకాణాలు నిర్వహిస్తున్నారని చెబుతున్నారు. దీంతో విద్యుత్ చోరీ జరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.విద్యుత్ శాఖ నిబంధనల ప్రకారం ట్రాన్స్ఫార్మర్ చుట్టూ భద్రతా కంచె ఏర్పాటు చేయడం తప్పనిసరి. అలాగే ట్రాన్స్ఫార్మర్‌కు సమీపంలో ఇళ్లు, దుకాణాలు ఉండకూడదు. విద్యుత్ వినియోగం తప్పనిసరిగా అధికారిక మీటర్ ద్వారానే జరగాలి. మీటర్ లేకుండా విద్యుత్ వినియోగించడం Electricity Act–2003 సెక్షన్ 135 ప్రకారం విద్యుత్ చోరీగా పరిగణించబడుతుంది.అయితే గ్రామాల్లో ఈ నిబంధనలు అమలు కావడం లేదని స్థానికులు చెబుతున్నారు. ట్రాన్స్ఫార్మర్‌ల వద్ద భద్రతా చర్యలు లేకపోవడం, అక్రమంగా విద్యుత్ వినియోగం జరుగుతున్నా అధికారులు చర్యలు తీసుకోకపోవడం పట్ల గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు గ్రామాల్లో ఉన్న ట్రాన్స్ఫార్మర్‌లను పరిశీలించి భద్రతా చర్యలు చేపట్టాలని, మీటర్ లేకుండా విద్యుత్ వినియోగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## బగ్గుమన్న గ్యాస్... రోడ్డెక్కిన ఎర్రజెండా

- కేంద్ర ప్రభుత్వ ధరల పెంపుపై ఎర్ర జెండా కదం.
- చెన్నారావుపేటలో సీపీఐ భారీ ధర్నా.
- పేదల పొట్ట కొట్టే ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్.




చెన్నారావుపేట మార్చి 16 (ప్రజా జ్యోతి) కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సామాన్యుడి వంటింటిపై గుదిబండలా మారుస్తోన్న గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ...చెన్నారావుపేట మండల కేంద్రంలో సీపీఐ,ఏఐటీయూసీ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. పెరిగిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, సామాన్య ప్రజల నడ్డి విరిచే నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ పార్టీ కార్యకర్తలు, కార్మికులు రోడ్డుపైకి వచ్చి నిరసన తెలిపారు.డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరను భారీగా పెంచడం వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలు కట్టెల పొయ్యి వైపు మొగ్గు చూపాల్సిన పరిస్థితి ఏర్పడిందని నేతలు మండిపడ్డారు.దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తూ, సామాన్యుల జేబులకు చిల్లు పెడుతున్నారని నేతలు విమర్శించారు. ధర్నాలో భాగంగా నిరసనకారులు గ్యాస్ సిలిండర్‌ను ముందుంచి, ఎర్రజెండాలు చేబూని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు చేశారు.ధర్నాను ఉద్దేశించి సీపీఐ మండల నాయకులు మాట్లాడుతూ...అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు సాకుగా చూపి, దేశీయంగా సామాన్యుడిపై భారం మోపడం అన్యాయం. తక్షణమే పెంచిన ధరలను తగ్గించకపోతే, రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తాం" అని హెచ్చరించారు.పేదల పొట్ట కొట్టే ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఏఐటియుసి మండల సమితి సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బోజేర్వు పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం






చెన్నారావుపేట మార్చి 16 (ప్రజా జ్యోతి) మండల పరిధిలోని బోజేర్వు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవం అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలను పోషించి, తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడమే కాకుండా పాఠశాల నిర్వహణ బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎర్ర రవీందర్ మాట్లాడుతూ... ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభ గర్వకారణమని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రమేష్, పరమేశ్వర్, రాజు, విజేందర్, శ్వేతా శ్రీ, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీక

- సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి



నెక్కొండ, మార్చి 16(ప్రజా జ్యోతి) భిన్నత్వంలో ఏకత్వానికి రంజాన్ పండుగ ఒక గొప్ప నిదర్శనమని సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి పేర్కొన్నారు. నెక్కొండ జామా మసీదులో జరిగిన రంజాన్ మాస ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసంలోనే ఇస్లాం మత గ్రంథం 'ఖురాన్' మొట్టమొదటిసారిగా మహమ్మద్ ప్రవక్తకు అల్లాహ్ నుంచి అందజేయబడిందని రంజిత్ రెడ్డి తెలిపారు. సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు నీరు కూడా ముట్టకుండా చేసే కఠిన ఉపవాసాల వల్ల ఆకలి బాధలు తెలుస్తాయని, మనిషిలో క్రమశిక్షణ పెరుగుతుందని ఆయన అన్నారు.తమ సంపాదనలో కొంత భాగాన్ని పేదలకు దానం చేయడం ద్వారా పుణ్యం లభిస్తుందని ముస్లింలు బలంగా నమ్ముతారని వివరించారు. ఐదు పూటల నమాజ్ తో పాటు, రాత్రి వేళల్లో 'తరావీ' అనే ప్రత్యేక ప్రార్థనలు చేయడం ఈ మాసం ప్రత్యేకత అని గుర్తు చేశారు. ముఖ్యంగా చివరి పది రోజుల్లో వచ్చే 'లైలతుల్ ఖద్ర్' చేసే ప్రార్థన వెయ్యి నెలల ప్రార్థనతో సమానమని పేర్కొన్నారు. కోపం, అసూయ వంటి దుర్గుణాలను వీడి అందరితో కలిసిమెలిసి ఉండటమే ఈ పండుగ సందేశమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, తహసీల్దార్ వేముల రాజ్ కుమార్, ఏఎస్ఐ రవి, మసీదు కమిటీ అధ్యక్షులు మహ్మద్ మహబూబ్ అలీ పాల్గొన్నారు. వీరితో పాటు ఉప సర్పంచ్ సింగం ప్రావణి – ప్రశాంత్, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కోర్టు ఏజీపీ బండి శివ, రిటైర్డ్ ఏఈ చల్లా రఘోత్తం రెడ్డి హాజరయ్యారు. అలాగే మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మెరబోయిన రమేష్, మహ్మద్ ఖలీల్, దొడ్డ విజయ, చల్లా పాపి రెడ్డి, గరికపాటి కృష్ణారావు, వార్డు సభ్యులు మహ్మద్ అమీర్, ముద్రబోయిన శ్రీకాంత్, మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్, మహ్మద్ అన్వర్, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతనవధువరులను ఆశీర్వదించిన పెద్ది స్వప్న



చెన్నారావుపేట మార్చి 16 (ప్రజా జ్యోతి)చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలో సోమవారం జరిగిన వివాహ వేడుక సందడి నెలకొంది. గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు శ్రీకాంత్ యాదవ్ – లాస్య వివాహ వేడుకకు వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు నూతన వధూవరులను అక్షింతలు వేసి నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాల్నే వెంకన్న, మాజీ ఎంపీపీ జక్కు అశోక్ యాదవ్, నాయకులు అమ్మ రాజేష్, మండల ప్రధాన కార్యదర్శి మాదారపు శ్రీనివాస్, పార్టీ అధ్యక్షులు వన్నాల మోహన్,ఉపసర్పంచ్ సప్పిడి ప్రియాంక నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు విష్ణు, మాజీ ఎంపీటీసీ పరకాల రాజన్న, మాజీ పార్టీ అధ్యక్షులు బుర్ర సూరయ్య, నాయకులు మాదారపు నర్సయ్య, కడగండ్ల యాకయ్య, దాసరి రాము, సాధబోయిన రాజు, సప్పిడి సాగర్, అనుముల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## త్రాగు నీటి సమస్య తీర్చేందుకే బోరు బావి ఏర్పాటు

- సర్పంచ్ కొడారి హైమావతి, ధనుంజయ యాదవ్



గణపురం ప్రజాజ్యోతి మార్చి 16 వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకే బోరు బావులు వేయిస్తున్నట్లు నగరంపల్లి గ్రామ సర్పంచ్ కొడారి హైమావతి ధనుంజయ యాదవ్ తెలిపారు. సోమవారం ఎస్సీ కాలనీలో బోరు బావి వేయించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎస్సీ కాలనీలో నీటి ఎద్దడి లేకుండా బోర్ వేయించినట్లు తెలిపారు. ప్రస్తుతం బోర్ బావిలో సరిపడా నీళ్లు పడ్డాయని వేసవి కాలంలో కాలనీవాసులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో బోర్ పాయింట్ వేయించామన్నారు.

## రేపటి పౌరులే నేటి పాలకులు

- మాంటిస్సోరి స్కూల్‌లో అలరించిన సెల్ఫ్ గవర్నమెంట్ డే వేడుకలు



నెక్కొండ మార్చి 16 (ప్రజా జ్యోతి) నెక్కొండ మండల కేంద్రంలోని మాంటిస్సోరి హై స్కూల్‌లో సోమవారం 'సెల్ఫ్ గవర్నమెంట్ డే' ఘనంగా జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ కొత్త మధుకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఒకరోజు పాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాత్రలను పోషించి పాఠశాల నిర్వహణ బాధ్యతలను విజయవంతంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ తాటిపర్తి అంజన్ రెడ్డి మాట్లాడుతూ, చదువుతో పాటు నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ వేడుకలో ట్రెజరర్ డాక్టర్ ఆర్. ఆనంద రావు, డీఈఓ బి. మన్విక్, ఎంఈఓ జె. హర్షవర్ధన్, ప్రిన్సిపాల్ జీ. ఆదిత్యతో పాటు ఉపాధ్యాయులు సహస్ర, శంశీర్, గౌతమ్, సిదీప్, ఈశ్వర్, విహాన్ ఆదిత్య, జహనవి, సౌమ్య, శైవల్ రెడ్డి, శైలేష్ రెడ్డి, రాంచరణ్ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## హైదరాబాద్ కు నేరుగా ఆర్టీసీ బస్సు హర్షం వక్తం చేసిన మండల ప్రజలు




గణపురం ప్రజాజ్యోతి మార్చి 16 గణపురం మండల కేంద్రం నుంచి హైదరాబాద్ కు నేరుగా బస్సు సర్వీస్ ప్రారంభమైంది. ప్రతిరోజూ ఉదయం 5:00 గంటలకు ఈ బస్సు అందుబాటులో ఉండనుంది. గతంలో హైదరాబాద్ వెళ్లాలంటే ఇతర ప్రాంతాలకు వెళ్లి బస్సు ఎక్కాల్సి వచ్చేదని, అలాంటిది గణపురం స్థానిక సర్పంచ్ కటుకూరి రాధికా శ్రీనివాస్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దృష్టికి తీసుకెళ్లిన వెంటనే తెలంగాణా ఆర్టీసీ పరకాల డిపో అధికారులతో మాట్లాడి బస్సును ఏర్పాటు చేసారు ఇప్పుడు నేరుగా సర్వీస్ రావడంతో విద్యార్థులు, వ్యాపారులు, రోగులకు ఎంతో ఊరట కలిగిందని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపి ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# డి జే మోతతో గుండెలు దడ దడ

**రాయపర్తి మార్చి 16 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని 40 గ్రామపంచాయతీల లో వివాహ ముహూర్తాల సమయం మార్చి నెల నుండి ప్రారంభము కాగా వివాహాలు అధిక సంఖ్యలో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలోనీ పెళ్లిళ్లకు డీజేలు పెడుతున్నారు. రాత్రి వేళల్లో ఊరేగింపు పేరుతో డి జే మోతలతో గ్రామాలు దద్దరిల్లుతున్నాయి. ఇదేకాక టపాసులు మోతలు, తాతలు మారినా తలరాతలు మారలేదన్నట్లు ప్రభుత్వాలు మారుతున్న గ్రామాల పరిస్థితి అగమ్య గోచరంగా తయారు అయింది. మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ కూత వేటు దూరంలో ఉన్న డీజే నియంత్రణకు ఎందుకు చర్యలు చేపట్టడం లేదని ,సమస్యను పట్టించుకోకపోవడంతో అంతర్యం ఏమిటనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిజె సౌండ్ లతో పండు టాకుల ,(వృద్ధులు)గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. రాత్రి పది అయితే చాలు గంటల తరబడి తెల్లారే వరకు ఫుల్లుగా సౌండ్ పెట్టి గ్రామాలలోనీ కూడళ్లలో తిప్పుతూ కూడళ్ల వద్ద గంటల తరబడి నీ డీజే లు పెడుతూ తపాసులు కాలుస్తూ శబ్దం కాలుష్యాన్ని సృష్టిస్తున్నారు.



దీంతో మండలంలోని గ్రామాల ప్రజలు బిక్కుబిక్కుమంటూ బతుకులు వెల్లదిస్తున్నారు. రాయపర్తి మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు, గ్రామపంచాయతీ, శివాలయం, బొడ్రాయి, కనకమ్మ గడ్డ ప్రాంతాలలో గంటలు గంటలు చప్పులతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు.ఇదేమిటని ప్రశ్నిస్తే ఇష్టారాజ్యాంగ వ్యవహరిస్తున్నారని ప్రజారోగ్యం పట్టించుకొనే నాదుడే కరువయ్యాడు అంటున్నారు . నేటి కాలంలో ఇంటింటి కోక రోగి ఉన్నాడు.షుగర్ ,బిపి ,కొలెస్ట్రాల్ , హృద్రోగులు, టిబి, రక్తహీనత లాంటి దీర్ఘకాలిక వ్యాధులతోబాధపడుతున్నారు. ప్రతి రోజు మందులతో సహాజీవనం వెల్లడిస్తున్నారు. రెక్కడితేనే గానీ డొక్కాడని కూలి నాలి చేసుకునే ప్రజలు ఉదయం నుండి సాయంత్రం వరకు పనులు చేసుకుని వచ్చి రాత్రి ఆరు ఏడు గంటలకి తిని నిద్ర పోవాలని అనుకున్న డీజే మోతలతో ఇబ్బందులు వస్తున్నాయి. నిద్ర పట్టక జనం అల్లాడుతున్నారు. గ్రామాలలోశాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజలు ప్రశాంతమగ జీవనం సాగించేలా ప్రజప్రతినిధులు అధికారులు ఈ శబ్ద కాలుష్యాన్ని నివారణ కోసం డీజే లను నియంత్రించి పండుటాకులను రోగుల ప్రాణాలను రక్షించాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై మండల స్థాయి అధికారు లు, స్థానిక ఎస్సై పోలీసులు స్పందించి డీజే పాటలతో నాన ఇబ్బందులు పడి చావుకు దగ్గరవుతున్న వృద్ధులను రోగులను బలహీనుల రక్షించి ప్రజలకు సమస్యలు రాకుండాడి జే లను నియంత్రించి న్యాయం చేయవలసిందిగా కోరుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో పూర్తిస్థాయిలో డీజే లకు పర్మిషన్ ఇవ్వకుండా తొమ్మిది లోపే డిజే నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కుటుంబాలను పరామర్శ

- ఆర్థిక సహాయం అందించిన జనతా ట్రస్ట్ సభ్యులు



**నర్సంపేట మార్చి 16 (ప్రజా జ్యోతి )** నర్సంపేట ,ఇటీవల ప్రమాదవశాత్తు లో గాయపడి చికిత్స పొందుతున్న పాత మగ్దుంపురం గ్రామానికి చెందిన ననుమాస వంశీ కృష్ణ కుటుంబాన్ని అజరా హాస్పిటల్లో పరామర్శించి, 20,000/ రూపాయలు అందించి మరియు నర్సంపేట పట్టణానికి చెందిన శివరాత్రి వెంకటేష్ కుటుంబాన్ని గార్డియన్ హాస్పిటల్ లో పరామర్శించి,20,000/ రూపాయలు అందించి,అక్కడ హాస్పిటల్ వైద్య బృందంతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని,ఆ కుటుంబాలకు మనోధైర్యాన్ని ఇచ్చిన జనతా ట్రస్ట్ చైర్మన్ డా.. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి,ట్రస్ట్ మెంబర్స్ బాదం రంజిత్,వజినపెల్లి విజయ్ ,మాదారపు సుజిత్ , ఓరుగంటి రాజు,తనుగుల అంబేద్కర్,అచ్చ దయాకర్,గుర్రపు నరేష్ ,జుర్రు రాజు ,చించెట్టి క్రాంతి ,దుంకదువ్వ రంజిత్ ,కొంకిస విఘ్నేష్ ,ఎర్ర రాజు ,తిమ్మాపురం శివ గారు,ఖలీల్,గోస్కుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టుబడిన బంగారు నగల దొంగలు

- వాహనాల తనిఖీలో తప్పించుకోవడానికి ప్రయత్నించిన దొంగలు

**ఖానాపురం /మార్చి:16(ప్రజా జ్యోతి)**ఖానాపురం శివారు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద నేషనల్ హైవేపై పోలీసులు నిర్వహిస్తున్న వాహనాల తనిఖీ లో బంగారు నగల దొంగల ముఠా పట్టుబడింది. స్థానిక ఎస్సై రఘుపతి తెలిపిన వివరాలు.. సోమవారం మధ్యాహ్నం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్న సందర్భంలో నర్సంపేట వైపు వస్తున్న మండలంలోని టేకుల తండాకు చెందిన అజ్మీర రాజేందర్, భూక్య నాగన్న అనుమానస్పదంగా తమ ద్విచక్ర వాహనాలు వెనక్కి మళ్ళించారు. ఈ క్రమంలో పోలీసులు వారిని వెంబడించిగా వారి వద్ద ఉన్న బంగారు, వెండి వస్తువులు స్వాధీన పరుచుకుని విచారించారు. అనుమానస్పద నగలు నవంబర్ 2024 నాడు టేకుల తండాకు చెందిన బోడ శ్రీకాంత్ ఇంటిలో దొంగిలించినట్లు వారు ఒప్పుకున్నారు. దొంగిలించిన నగలను అప్పటినుంచి పలు దఫాలుగా బంగారు రుణం తీసుకుంటూ అధిక మొత్తంలో రుణం పొందడం కోసం వివిధ గోల్డ్ లోన్ సంస్థలను సంప్రదిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం పోలీసులకు పట్టుబడ్డారు. వారికి సహకరించిన వీరేష్, పూజిత లను కూడా అదుపులో తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

## భక్తుల ఇంటి వద్దకే భద్రాద్రి శ్రీ సీతా రామ కల్యాణ తలంబ్రాలు

- పోస్టర్ ఆవిష్కరణ చేసిన నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి

**నర్సంపేట మార్చి16 (ప్రజా జ్యోతి)** నర్సంపేట తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో లాజిస్టిక్స్ ద్వార భక్తుల ఇంటి వద్దకే భద్రాచలం శ్రీ సీతారాముల కల్యాణ తలంబ్రాలు బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించినట్లు డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి తెలిపారు. భక్తులు తలంబ్రాల బుకింగ్ కొరకు నర్సంపేట బస్టాండులో గల కార్గో, లాజిస్టిక్స్ ఆఫీస్ లో కార్గో డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యుటివ్ సతీష్ కార్గో ఏజెంట్స్ వద్ద 151/-రూపాయలు చెల్లించి బుకింగ్ రషీదు పొందగలరని తెలిపారు. శ్రీ సీతా రాముల కళ్యాణం అనంతరం ఇంటి వద్దకు కార్గో ఏజెంట్స్ ద్వారా తలంబ్రాలు పంపిణి చేస్తారని తెలిపారు. భద్రాచలం లోని శ్రీ సీతా రాముల కళ్యానానికి వెళ్లలేని భక్తులు ఇట్టి సదావకాశాన్ని వినియోగించుకుని శ్రీ రాముని ఆశీస్సులు పొందగలరని తెలిపారు. తలంబ్రాల బుకింగ్, కొరకు ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు 9704644543,9989038476

## వీరయ్యపల్లి ఎస్సీ కాలనీలో షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

- బాధితురాలికి గ్రామపంచాయతీ ప్రతినిధుల ఆర్థిక సాయం



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 16** గణపురం చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధి లోని 7వ వార్డు వీరయ్యపల్లి ఎస్సీ కాలనీలో గ్రామపంచాయతీలో సిబ్బందిగా పనిచేస్తున్న గుర్రం రమ, రమేష్ నివాసంలో ఆదివారం మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది.ఈ విషయం తెలిసిన వెంటనే గ్రామ సర్పంచ్ కావాటి రజిత రవీందర్, ఉపసర్పంచ్ పోనగంటి మలహాలరావు, 7వ వార్డు సభ్యురాలు మొగులోజు లావణ్య, రవీంద్ర, పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్ గౌడ్ సంఘటనా స్థలానికి చేరుకొని బాధితురాలిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమెకు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో అడ్డురి శ్రీధర్ రావు, 11వ వార్డు సభ్యుడు పోలు సంపత్, 9వ వార్డు సభ్యుడు తీగల శ్రీకాంత్, 2వ వార్డు సభ్యుడు బోడ రాజేందర్, బీసీ సెల్ అధ్యక్షుడు అడపా రాజు, దారకొండ నాగరాజు, వేముల వంశీ, చాగర్ల కళ్యాణ్, పేరుక మనోహర్, కారోబర్ వేణు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టాభి రామాలయానికి విరాళం

**గణపురం ప్రజాజ్యోతి మర్చి 16** గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయానికివర్ధన్నపేట వాస్తవ్యులు బుజ్జా సురేందర్ టీచర్ మిత్రుడు అమెరికాలో నివాసం ఉంటున్న ఇరుకుల్ల శ్రీనివాస్ రూ.10,116 లను ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ కు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయంలో సోమవార వేద పండితులు అర్చకులు శ్రీ గోవర్ధన శ్రీనివాసచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్ మూలామ శ్రీనివాస్ గౌడ్ బటిక స్వామి,మాదాసు అర్జున్ గౌడ్ మాదాసు మొగిలి గౌడ్ బూర రాజగోపాల్ గౌడ్ మోటపోతుల రాజన్న గౌడ్ పాండవుల భద్రయ్య దయ్యాల భద్రయ్య ఉయ్యాల బిక్షపతి గౌడ్ గోరంట్ల రాజన్న గుప్తా లు పాల్గొన్నారు.

## తరిగొప్పులలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు



**తరిగొప్పుల మర్చి 16 ప్రజాజ్యోతి :**మండల కేంద్రంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పండ్లు పంపిణీ చేసి ఆయన త్యాగాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షులు మా శెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడని తెలిపారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్మరించుకుంటూ సమాజానికి సేవ చేయాలని, యువత ఆయన త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి జిడిగం సుధాకర్, ప్రధాన కార్యదర్శి జీడిగం శ్రీనివాస్, మండలాధ్యక్షుడు బెజుగం లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు బెజుగం రాజేందర్, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, దిడిగం కనకయ్య, చౌక్కారపు రాజు, గోలి సతీష్, నాగబండి శివశంకర్, బెజగం సత్తయ్య, తుమ్మలపల్లి శివకుమార్, బెజగం రాజు, దిడిగం ప్రదీప్, దిడిగం మహేష్, నాగబండి రాజు తదితరులు పాల్గొన్నారు.